క్లుప్తంగా

ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షుడిగా చంద్రయ్య



యైటింక్లయిన్‌కాలనీ: శ్రీఆదివరాహస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో శ్రీఆదివరాహస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం నూతన కమిటీ ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్‌గా ధనలక్ష్మి, జనరల్ సెక్రటరీగా ఆవిడపు రవి, కోశాధికారిగా చొప్పరి తిరుపతి, డైరెక్టర్లుగా వెంకటేశం, సతీశ్, రజిత, శ్రీనివాస్, లక్ష్మణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 40 మంది సభ్యులను ప్రకటించారు.

మహాసభలు జయప్రదం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముత్యంరావు తదితరులు

సుల్తానాబాద్: ఈనెల 14, 15ల్లో జరిగే మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరించారు. మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో జరుగుతున్నాయని, మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. పాక మహేశ్, తాండ్ర అంజయ్య, మాతంగి రాజమల్లు, న్యాతరి రమేశ్, మల్లేశ్, లక్ష్మి, రామ్మూర్తి, శ్రీనివాస్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాశి విశ్వేశ్వరాలయంలో పూజలు

రామగుండం: అబాది రామగుండంలోని శ్రీకాశి విశ్వేశ్వరాలయంలో సోమవారం బ్రహ్మసూత్ర శివలింగాన్ని భక్తులు దర్శించుకున్నారు. శివలింగానికి ఆలయ పూజారి విజయ్‌కుమార్ చార్యులు అలంకరణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మహంకాళి స్వామి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ సెంటర్‌లో అభివృద్ధి పనులను ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, నాయకుడు మడిపల్లి మల్లేశ్‌తో కలిసి మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించామన్నారు. బొడిగె భరత్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న నాగరాజు

సుల్తానాబాద్: మున్సిపల్ కమిషనర్ రమేశ్‌ను బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండగలకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసినందుకు సన్మానించామన్నారు. జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, కొమ్ము తిరుపతియాదవ్, గజభీంకర్ పవన్, ఎనగందుల సతీశ్, వేముల శ్రీనివాస్, పనుగట్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాకీ కార్డులు అందజేత



నాగారంలో కార్డులు అందిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ గొల్లపల్లె, పేరపల్లి, నాగారం, రొంపికుంట గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి బాకీ కార్డులను అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తాటికొండ శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కమాన్‌పూర్: పేరపల్లి, నాగారం, బాపూజీనగర్‌కు చెందిన పలు బాధిత కుటుంబాలకు సోమవారం సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆర్థిక సాయంతోపాటు బియ్యం, సరుకులను అందజేశారు. నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ కుటుంబానికి కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.

వారసంత.. వసతుల చింత

- వ్యాపారులకు తప్పని తిప్పలు
- రోడ్డుపైనే విక్రయాలు



సుల్తానాబాద్‌లో రోడ్డుపై వారసంత

సుల్తానాబాద్: మున్సిపల్‌లోని వారసంతలో కనీస వసతులు కరువయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదాయమున్నా మౌలిక సదుపాయాలు కల్పించడంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపణ లేకపోలేదు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు, రైతులు వారసంతలో వారానికి సరిపడా కూరగాయలతోపాటు వివిధ రకాల సామగ్రిని కొనుగోలు చేసి తీసుకొని వెళ్తారు. మహిళల అవస్థలు మాటల్లో చెప్పలేనివి. తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక కూరగాయల సంత కంటే పశువుల సంతనే కొంత నయమనే మాట వినబడుతోంది.

ప్రధాన సమస్యలు..

రోడ్ల మీద వ్యాపారం చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. పాదచారులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. వారసంతలోకి వాహనాలను అనుమతించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి. వారసంత అయిపోయిన తర్వాత రాత్రివేళలో రోడ్లపైనే వ్యాపారులు, రైతులు కుళ్లిన కూరగాయలు పోస్తున్నారు. చిల్లర దొంగతనాలు సైతం జరుగుతుండడంతో ప్రజలు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలి

వ్యాపారులు ఎండను భరిస్తూ, వానకు తడుచుకుంటూ అందుబాటులో ఉండాల్సి వస్తోంది. భద్రత కూడా సక్రమంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్డు మీద వ్యాపారం చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఎక్కడికక్కడ చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలి.

అనుమతి రాగానే..

రైతులు, ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వారసంత మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అధికారుల అనుమతి కోసం లేఖ రాసినట్లు పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు ఇటీవల సుల్తానాబాద్‌లో పర్యటించిన సందర్భంగా వివరించారు. అందరికీ అనుకూలంగా ఉండే ఇరిగేషన్ స్థలంలో శుభ్రం చేయడమే కాకుండా అనుమతి రాగానే అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామన్నారు.

ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలి



వారసంతతో ప్రజలు, కూరగాయల వ్యాపారులు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలి. వారసంతతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. చిల్లర దొంగతనాలు సైతం జరుగుతున్నాయి. సీసీ కెమెరాలతోపాటు ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలి.

– సూర శ్యామ్, సుల్తానాబాద్

మరో చోటుకు తరలిస్తాం



పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు చొరవతో మరో చోటుకు వారసంత తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే మారుస్తాం. అందులో అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూస్తాం. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తాం.

– రమేశ్, మున్సిపల్ కమిషనర్, సుల్తానాబాద్

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి



అధికారికి వినతిపత్రం అందిస్తున్న కృష్ణ, నాయకులు

జ్యోతినగర్: పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర పిలుపులో భాగంగా కార్మిక శాఖ కార్యాలయాల ఎదుట నిరసనలు, ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇవ్వాలనే పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించామన్నారు. నరేశ్, చిలుక శంకర్, రాజేశం, దుర్గయ్య, పుట్టపాక స్వామి, రాయమల్లు, గుండు రాజయ్య, రవి, రవీందర్, కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు ప్రారంభం



ధూళికట్టలో తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు

ఎలిగేడు: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలో పదోతరగతి విద్యార్థులకు సోమవారం నుంచి సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. ధూళికట్ట జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. సాయంత్రం 4.15 గంటల నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని హెచ్‌ఎం బిజిలి సదయ్య తెలిపారు. మొదటి రోజు తెలుగు సబ్జెక్టుపై స్టడీ అవర్స్ నిర్వహించినట్లు చెప్పారు.

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



మంథని: మంథనిలో అంబేడ్కర్ భవనానికి రూ.కోటి మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. మంథనిలోని అంబేడ్కర్, శ్రీపాదరావు విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మంథని నియోజకవర్గ ఎస్సీ సామాజికవర్గం కాంగ్రెస్ పక్షాన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల అధ్యక్షుడు మంథని రాకేశ్, నాయకులు సింగారపు కిష్టయ్య, నూకల బానయ్య తదితరులున్నారు.

మంథనిలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు రూ.కోటి మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మంథని పూసల సంఘం భవనానికి రూ.20లక్షలు కేటాయించినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పట్టెం నర్సయ్య, చేను రవి, కావేటి సమ్మయ్య, శ్రీనివాస్, రవి, గుడ్ల గురువేశ్ తదితరులున్నారు.

సూక్ష్మ కళాకారుడికి గురు అవార్డు



ఓదెల: మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్‌కు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గురు అవార్డును కరీంనగర్‌లో సోమవారం ప్రదానం చేశారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశం, సుమలత, ఉపాధ్యక్షుడు వి.కిరణ్, ప్రధాన కార్యదర్శి జయంత్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.

వరి పంట పరిశీలన



వరి పంట పరిశీలిస్తున్న అధికారులు

ఎలిగేడు: భారీ వర్షానికి లలితపల్లి, ధూళికట్ట గ్రామాల్లో నేలకొరిగిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి, ఏఈవోలు పరిశీలించారు. నేలవాలిన పంట పొలాల్లో రైతులు నీటిని పూర్తిగా తీసి లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏఈవోలు శరణ్య, సురేశ్, రైతులు పాల్గొన్నారు.

ఓదెల: వరి పంటలకు కంకినల్లి తెగుళ్ల సోకాయని మండల వ్యవసాయాధికారి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం గోపరపల్లెతోపాటు పలు గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించారు. కంకినల్లి తెగుళ్ల నివారణకు స్పైరోమెసిఫిన్(ఒబెరాన్) మందును లీటరు నీటికి మి.లీ. కలిపి పిచికారీ చేయాలన్నారు.

శునకాలు బాబోయ్..



కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో వీధి కుక్కలు రాత్రి, పగలు తిరుగుతున్నాయి. ప్రధాన రోడ్డులో మటన్, చికెన్ షాపులున్నాయి. పేగులు, చర్మం, పనికి రాని వ్యర్థాలు బయట పడేయడంతో.. వీధి కుక్కలు తిని అక్కడే తిష్ట వేస్తున్నాయి. వీధుల్లో తిరుగుతూ పాదచారులు, వాహనదారుల వెంట పడి దాడి చేస్తున్నాయి. పశువులను కూడా కరుస్తున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు.

చెత్త తొలగింపు



సాక్షి స్పందన

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ వర్క్స్‌కాలనీలో ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను సోమవారం తొలగించారు. వర్క్స్‌కాలనీ నిర్వహణపై యాజమాన్యం పట్టించుకోకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోమవారం సాక్షిలో ప్రచురితమైన కార్మిక కాలనీపై పట్టింపేది కథనానికి కంపెనీ అధికారులు స్పందించారు. కంపెనీ సివిల్ విభాగం ఆధ్వర్యంలో సిబ్బంది చెత్తను తొలగించి శుభ్రం చేశారు.

శిథిలావస్థ భవనాల కూల్చివేత



గుంజపడుగులో కూల్చిన పాఠశాల భవనం

మంథనిరూరల్: ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన పురాతన భవనాల కూల్చివేతకు అధికారులు శ్రీకారం చుట్టారు. నెల రోజుల క్రితం గుంజపడుగు గ్రామంలో ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనంపై సాక్షిలో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. గుంజపడుగుతోపాటు ఆయా గ్రామాల్లోని పురాతన పాఠశాల భవనాలను కూల్చివేశారు.

నిరుపేదకు ఉపాధి



రామగుండం: అంగడిబజార్‌కు చెందిన మధుకర్ అనే నిరుద్యోగి తన కుల వృత్తిని కొనసాగించేందుకు ఓదెల రాజమౌళి సేవా సమితి ద్వారా ఉపాధి పొందాడు. మధుకర్‌కు సోమవారం సమితి ప్రతినిధి ఓదెల రాజమౌళి చెక్క బల్ల, ఇస్త్రీ పెట్టెను కొనుగోలు చేసి అప్పగించారు. అదే ప్రాంతంలో ప్రధాన రోడ్డుకు చిన్న షెడ్డు ఏర్పాటుకు సహకరించారు.

సుప్రీంకోర్టు సీజేపై దాడి యత్నం సరికాదు

పెద్దపల్లిరూరల్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రయత్నం సరికాదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుమారస్వామి, లక్ష్మణ్ ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థకు ఎంతో గౌరవముందని, కొందరు అనాగరిక చర్యలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోందన్నారు. న్యాయవాదిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియా అల్లూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. 2021లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నిర్మాణం చేసిన అధికారులు.. వాటిని పట్టించుకోకపోవడంతోపాటు సరైన సౌకర్యాలు కల్పించకలేకపోయారు. నీటి వసతి లేక.. సరైన నిర్వహణ చేయకపోవడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోయాయి. సిమెంట్ బండలు ధ్వంసం కావడంతో వెళ్లలేని పరిస్థితి నెలకొంది.



సుల్తానాబాద్: వండుకునేందుకు ఓ కుటుంబం బియ్యాన్ని వాహనం మీద తీసుకొస్తుండగా.. కోర్టు వద్ద కవర్ చించి అందులో ఉన్న బియ్యాన్ని వానరం పడేసి బుక్కుతోంది. దీంతో వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు రాకుండా చూడాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా



మాట్లాడుతున్న కౌశిక లత

రామగుండం: బీఆర్‌ఎస్ అధిష్టానం ఆదేశిస్తే అంతర్గాం జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉంటానని, తన వివాహమై 30 ఏళ్లయినా నేటికీ ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపైనే ఉద్యమిస్తున్నామని బీఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు కౌశిక లత అన్నారు. సోమవారం రామగుండంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో అంతర్గాం మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, కార్మిక సంఘం నేత కౌశిక హరితోపాటు ప్రముఖులు పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, గోపు అయిలయ్యయాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ధర్మారం: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. మెడవేణి శ్రీనివాస్, వేల్పుల తిరుపతి, దేవి కొమురేశ్, కొలిపాక మణికంఠ, మామిడి చందు, గోనే సాయి, కర్రే లక్ష్మణ్, పల్లె లక్ష్మణ్, జంగిలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం



జూలపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జూలపల్లి: బహుజనులను రాజకీయంగా చైతన్యం చేసి రాజ్యాధికారం వైపు నడిపించడమే బీఎస్పీ లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్‌యాదవ్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీపెల్లి కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఈనెల 9న జిల్లా కేంద్రంలో బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరాం వర్ధంతిని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తామన్నారు. బొంకూరి దుర్గయ్య, కల్వల భూమయ్య, సాతూరి అనిల్, సీపెల్లి ఆంజయ్య, కల్లెపెల్లి లింగయ్య తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు చోరీ



చిందరవందరగా వస్తువులు

పాలకుర్తి: పుట్నూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు చోరీకి గురయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. కార్యకర్త ఉమ అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు సోమవారం ఉదయం వెళ్లారు. తలుపు గడియ తీసి ఉండడాన్ని గుర్తించి లోపలికి వెళ్లారు. వస్తు సామగ్రి చిందరవందరగా పడి ఉండి కనిపించాయి. కేంద్రంలో నిల్వ చేసిన దాదాపు 150 కోడిగుడ్లు చోరీకి గురయ్యాయని గుర్తించి స్థానికులకు సమాచారమందించారు. మద్యం మత్తులో ఎవరో ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఇటీవల ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగింది. వరుస చోరీలతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

లారీ, స్కూటీ ఢీ.. ఒకరికి గాయాలు



ధ్వంసమైన స్కూటీ

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని చీకురాయి క్రాస్ రోడ్డు ప్రాంతంలో సోమవారం స్కూటీని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ సిరాజ్ స్కూటీపై వెళ్తుండగా లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ ధ్వంసం కాగా.. సిరాజ్‌కు గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

తలుపులు పగలగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



ముత్తారం: సర్వారం ప్రాథమిక ఉన్నత పాఠశాల తలుపులను ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. మద్యం మత్తులో ఎవరైనా ఆకతాయిలు పగలగొట్టారా.. లేదా పాఠశాలలో సామగ్రిని ఎత్తుకెళ్లడానికి గుర్తుతెలియని దొంగలు పగలగొట్టారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారమందించారు. ఎస్సై రవికుమార్‌ను వివరణ కోరగా.. ఫిర్యాదు అందలేదన్నారు.

వ్యక్తికి జైలు శిక్ష

గోదావరిఖని: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి సోమవారం 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 11 మందిని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా.. 10 మందికి రూ.20వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి మద్యం తాగి రెండోసారి పట్టుబడగా.. 2 రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

ముత్తారం: దర్యాపూర్‌లో మాదిగ కులం పేరుతో దూషించారని బాధితుడు రాజశేఖర్ ఫిర్యాదు మేరకు సోమవారం గోదావరిఖని ఏసీపీ రమేశ్ ఎస్సీ అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టారు. కులం పేరుతో దూషించిన శ్రీనివాస్, కిష్టయ్య, తిరుపతి, బాధిత సాక్ష్యాలను విచారించారు. ముత్తారం ఎస్‌ఐ రవికుమార్ ఉన్నారు.